# గిరిజనులను రాజులను చేశాం..



దేవన్‌పల్లిలో వేములకు స్వాగతం పలుకున్న గ్రామస్తులు

- ఇచ్చిన మాట ప్రకారం పోడు పట్టాలిచ్చాం..
- జనవరిలో కొత్త పింఛన్లు, రేషన్ కార్డులిస్తాం
- బాల్కొండ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి
- భీమ్‌గల్ మండలంలో ఎన్నికల ప్రచారం

భీమ్‌గల్, నవంబర్ 23 : కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక ఇచ్చిన మాట ప్రకారం గిరిజనులకు పోడు పట్టాలిచ్చి, వారి భూములకు వారినే రాజులను చేశామని బాల్కొండ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన భీమ్‌గల్ మండల కేంద్రంతోపాటు కారేపల్లి, దేవన్ పల్లి తండాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. 50, 60 ఏండ్లు పోడు చేసుకుంటున్న భూములకు పట్టాలివ్వాలని గిరిజనులు అడుగుతూ వచ్చినా గత పాలకులు కేసులు పెట్టారే కానీ పట్టాలివ్వలేదని గుర్తు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం వచ్చాకా ఇచ్చిన మాట ప్రకారం పోడు పట్టాలిచ్చి, తరతరాలకు భూమి భరోసా కల్పించామని పేర్కొన్నారు. ఎన్నో గిరిజన తండాలను పంచాయతీలుగా మార్చి ఆ తండాల వారిని సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులుగా చేసుకునే అవకాశం కల్పించినట్లు వివరించారు. మట్టి రోడ్ల మీద ఎడ్ల బండ్లు కూడా కష్టమైన తండాల రోడ్లను డాంబర్ రోడ్లు వేయించి రవాణా సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. తండాల్లో పెద్ద ఎత్తునఅభివృద్ధి పనులు చేపట్టానని, మరోసారి తనను ఆశీర్వదించాలని కోరారు. జనవరిలో కొత్త పింఛన్లు, కొత్త బీడీ పీఎఫ్ వచ్చిన కార్మికులకు బీడీ పింఛన్లు, కొత్తరేషన్ కార్డులు అందిస్తామన్నారు.

**నేడు ఎన్నికల ప్రచారం**

వేల్పూర్, నవంబర్ 23 : బాల్కొండ నియోజకవర్గంలో శుక్రవారం మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటలకు వేల్పూర్ మండలంలోని అమీనాపూర్, 10.30 గంటలకు లక్కోరలో ప్రచారం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 1.30 గంటలకు బాల్కొండ మండల కేంద్రంలో మైనార్టీలతో సమావేశమవుతారు. సాయంత్రం 4.30 గంటలకు శ్రీరాంపూర్, 6 గంటలకు మండల కేంద్రంలో ప్రచారంలో పాల్గొంటారు.

**బీఆర్ఎస్‌లో చేరికలు**

వేల్పూర్, నవంబర్ 23: నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన వివిధ పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యువకులు గురువారం మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి వేముల గులాబీ కండు వాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఏర్గట్ల మండలం తాళ్లరాంపూర్‌కు చెందిన సల్దె గణేశ్, కాంగ్రెస్ నుంచి పిట్ల వంశీ, ఆడెం నవీన్, బెజ్జరాం రోహిత్, నేరేళ్ల అన్వేష్, వెంకటాపూర్‌లో బీజేపీ నాయకులు నర్సయ్య, కమ్మర్‌పల్లి మండలం ఇనాయత్‌నగర్‌లో కాంగ్రెస్, బీజేపీకి చెందిన నాయకులు, రహత్‌నగర్ సౌడ్‌తండా యువకులు బీఆర్ఎస్‌లో చేరారు.

**గెలుపు కోసం మహిళల పాదయాత్ర**

భీమ్‌గల్, నవంబర్ 23 : వేముల గెలుపును కోరుతూ భీమ్‌గల్ మండలం దేవన్‌పల్లి గ్రామానికి చెందిన మహిళలు జ్యోతి, లలిత, సరోజ, సుజాత కాలి నడకన వేములవాడ రాజరాజేశ్వరుడి ఆలయానికి తరలివెళ్లారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి తిరిగిరాగా.. వారు గురువారం దేవన్ పల్లికి ప్రచారానికి వచ్చిన మంత్రి వేములను కలిశారు. రాజరాజేశుడి కంకణాన్ని కట్టి ప్రసాదం అందజేశారు.



బీఆర్ఎస్‌లో చేరిన వారితో వేముల

## సుందర భీమ్‌గల్‌గా తీర్చిదిద్దాం..



భీమ్‌గల్‌లో మాట్లాడుతున్న వేముల ప్రశాంత్‌రెడ్డి

భీమ్‌గల్, నవంబర్ 23: భీమ్‌గల్‌ను సుందర పట్టణంగా తీర్చిదిద్దినట్లు బాల్కొండ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. గురువారం రాత్రి ఆయన భీమ్‌గల్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా మాట్లాడారు. భీమ్‌గల్ దుస్థితిని తనకన్నా ముందు పాలించిన కాంగ్రెస్, బీజేపీ, టీడీపీలు పట్టించుకోలేదన్నారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ను బతిమాలుకొని మున్సిపాలిటీగా మార్చినట్లు తెలిపారు. పట్టణ అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులను తెచ్చానన్నారు. రూ. 40కోట్లతో పట్టణంలో ప్రధాన రోడ్లు, నలువైపులా సెంట్రల్ లైటింగ్, ఫోర్‌లైన్ రోడ్లను నిర్మించినట్లు తెలిపారు. పట్టణం నలువైపులా సెంట్రల్ లైటింగ్‌ను మరింత పొడిగించనున్నట్లు చెప్పారు. అన్ని వర్గాల శ్మశానవాటికలను సౌకర్యవంతంగా చేశామన్నారు. తాగు నీరు రామచంద్రా అన్న భీమ్‌గల్ మహిళలకు ఇంటింటికీ నల్లాలు పెట్టి బిందెడు నీళ్ల కోసం తిప్పలు పడే అవసరం లేకుండా చేశానన్నారు. తొమ్మిదేండ్లలో పట్టణంలో రూ.160కోట్ల అభివృద్ధి పనులు జరిగాయని, సంక్షేమ పథకాల రూపంలో రూ. 80 కోట్లు అందాయన్నారు. మిషన్ భగీరథ భీమ్‌గల్‌లో ప్రారంభించిన సమయంలో ఓ పెద్దమ్మ మాట్లాడుతూ.. భీమ్‌గల్‌లో తులం బంగారం అరువు ఇస్తారు కానీ బిందెడు నీళ్ళు మాత్రం ఇవ్వరు అన్న మాటలను ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు.భీమ్‌గల్ ప్రజల చిరకాల కోరికయిన వంద పడకల దవాఖానను మంజూరు చేయించడమే కాకుండా నిర్మాణం వడివడిగా కొనసాగుతున్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూసివేసిన బస్‌డిపోను తెరిపించామన్నారు. భీమ్‌గల్‌ను మున్సిపాలిటీగా మార్చిన తరువాత తను నిలబెట్టిన పన్నెండు మంది కౌన్సిలర్లను పట్టణ ప్రజలు గెలిపించారని అన్నారు. భీమ్‌గల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. రాష్ట్రస్థాయిలో చర్చ జరిగేలా అభివృద్ధి చేసినట్లు చెప్పారు. మినీ ట్యాంక్‌బండ్, అర్బన్‌పార్కును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నో కోట్లరూపాయలతో అభివృద్ధి పనులు చేసిన తాను.. ప్రజలను అడుగుతున్నది ఓటు మాత్రమే అని పేర్కొన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి తనను ఆశీర్వదించాలని కోరారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ..





ముప్కాల్, పోచంపాడ్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి వేముల సతీమణి నీరజారెడ్డి

**బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం**

బాల్కొండ/మోర్తాడ్/ వేల్పూర్/ ఏర్గట్ల, నవంబర్ 23: బాల్కొండ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి మద్దతుగా పార్టీ శ్రేణులు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్నాయి. గురువారం బాల్కొండ మండలంలోని చిట్టాపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంత్రి వేముల గ్రామంలో చేసిన అభివృద్ధి పనులను వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి వేములను గెలిపించాలని కోరారు. ప్రచారంలో సర్పంచ్ వనజా గోవర్ధన్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు న్యావనంది సాయన్న, యూత్ ప్రెసిడెంట్ అనిల్, ఉప సర్పంచ్ రాజేందర్, పసుల రాజేందర్, ప్రకాశ్, తలారి గంగాధర్, తలారి పెంటన్న, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మోర్తాడ్ మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ గురువారం ప్రచార కార్యక్రమాలను నిర్వహించారు. మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ, రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ అందించే సంక్షేమపథకాల గురించి వివరించారు. ప్రచారంలో ధర్మోరా సర్పంచ్ మండల రాజేశ్వర్, మాజీ సర్పంచ్ దుగ్గెనరాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

వేల్పూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఎమ్మెల్యేగా ప్రశాంత్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఏర్గట్ల మండలంలోని అన్ని గ్రామాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గురువారం గడప గడపకూ ప్రచారం చేశారు. మరో సారి కారు గుర్తుకు ఓటు వేసి వేములను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

**వేముల సతీమణి నీరజారెడ్డి ప్రచారం**

ముప్కాల్/మెండోరా, నవంబర్ 23: ముప్కాల్‌మండల కేంద్రంతోపాటు మెండోరా, పోచంపాడ్ గ్రామాల్లో వేముల ప్రశాంత్‌రెడ్డి సతీమణి నీరజారెడ్డి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పోచంపాడ్‌లో చర్చికి వెళ్లి ప్రార్థనలు చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి ప్రశాంత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



మోర్తాడ్ మండలం ధర్మోరాలో ప్రచారం చేస్తున్న సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు



వేల్పూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## ఖోఖో పోటీల్లో కస్తూర్బా విద్యార్థినుల ప్రతిభ



విద్యార్థినులను అభినందిస్తున్న టీచర్లు

బాల్కొండ, నవంబర్ 23: జిల్లా కేంద్రంలోని డీఎస్ఏ క్రీడా ప్రాం గణంలో నిర్వహించిన 42వ జూనియర్ ఉమ్మడి జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో బాల్కొండ కస్తూర్బా విద్యాలయం విద్యార్థినులు ప్రథ మ స్థానం సాధించినట్లు ప్ర త్యేకాధికారిణి భవాని తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థినులను పీఈటీ స్రవంతి, టీచర్లు గురువారం అభినందించారు.

## మెండోరా మండలంలో కొనసాగుతున్న ఓటు ఫ్రం హోమ్

మెండోరా, నవంబర్ 23 : మండలంలో పలు గ్రామాల్లో దివ్యాంగులు, వృద్ధులకు ఓటు ఫ్రం హోమ్ కొనసాగింది. దివ్యాంగులు, 80 సంవత్సరాలకు పైబడిన వృద్ధులు మొత్తం 113 మంది ఉండగా బుస్సాపూర్, పోచంపాడ్, సావెల్, మెండోరా గ్రామాల్లో గురువారం ఓటు హక్కును వినియోగిం చుకు న్నారని తహసీల్దార్ సతీశ్ తెలిపారు. గ్రామాల్లో లేని వారు, ఓటు వేయడానికి వీలు లేని వారు శుక్రవారం ఓటు హక్కును సద్వినియోగం చేసుకుంటారని పేర్కొన్నారు.